# మార్పు దిశగా పట్టుబడ్డ ఈవ్‌టీజర్లకు కౌన్సిలింగ్

మహిళల సమస్యల పరిష్కారం, వారికి భద్రత కల్పించి భరోసా నివ్వడం కోసం విజయవాడ నగరంలో ప్రప్రధమంగా మహిళా మిత్ర మరియు మహిళా రక్షక్‌లు అనే విభాగాలను ఏర్పాటు చేసి తద్వారా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు పలు చర్యలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా మహిళలు మరియు యువతులపై ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిలో మార్పు తీసుకువచ్చేందుకు వాసవ్య మహిళా మండలి వేధికగా నగర పోలీసు శాఖ చర్యలు తీసుకోవడం వలన విజయవాడ నగరంలో ఈవ్‌టీజింగ్‌ను చాలావరకు అదుపులో పెట్టడం జరిగింది.

ఈ నేపథ్యంలో ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడ్డ వ్యక్తులకు ది.4.12.17న పటమటలోని ఎన్.ఏ.సి. పంక్షన్ హాలు నందు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమానికి నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడ్డ వారిని స్వయంగా పలకరించి కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా ఏయే విషయాలు తెలుసుకున్నారు? వారిలో వచ్చిన మార్పు తదితర వివరాలు వారితో చెప్పించడం జరిగింది. మహిళలను సోదరిగా, తల్లిగా చూడాలని ఉత్తమ ప్రమాణాలను, ఉన్నత విలువలను పాటించి సమాజానికి ఉపయోగపడాలని, సమాజంలో మహిళలకు ఉన్న ప్రత్యేక ప్రాధాన్యతను గుర్తించి వారికి సముచిత స్థానమివ్వాలన్నారు. మహిళా మిత్ర విభాగం ద్వారా చేపట్టిన ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం వాసవ్య మహిళా మండలి వేధికగా మార్పు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తమవంతు తోడ్పాటునందించి కృషి చేస్తున్న వాసవ్య మహిళా మండలి శ్రీమతి చెన్నుపాటి విధ్య, శ్రీమతి డా॥ కీర్తి, శ్రీ డా॥ ఎం.సి. దాస్ మరియు మహిళా మిత్ర కోఆర్డినేటర్లు మరియు సభ్యులకు నగర పోలీస్ కమీషనర్ గారు కృతజ్ఞతలు తెలియజేసి, అభినందించారు.

ఈ సందర్భంగా ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడి కౌన్సిలింగ్ పొందిన వారు మాట్లాడుతూ... ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ వలన తాము చేసిన తప్పులు తెలుసుకుని మార్పు చెందేందుకు ఇదొక చక్కని వేధికని, తాము చేసిన తప్పులు తెలిసివచ్చాయని, వారి ప్రవర్తన వలన తోటి వారు ఎంత మానసిక బాధకు మరియు ఇబ్బందులకు గురవుతారో తెలుసుకున్నామన్నారు. ముఖ్యంగా మంచి విలువల గురించి, సమాజంలో మహిళలకు ఇవ్వాల్సిన గౌరవ మర్యాదల గురించి ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా తెలుసుకున్నామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడకుండా ఉండటంతో పాటు వారి స్నేహితులకు, తోటి వారికి కూడా ఈవ్‌టీజింగ్ వలన కలిగే అనార్ధాలు, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాల గురించి అవగాహన కలిగించి ఆదర్శంగా నిలుస్తామన్నారు. ఈ సందర్భంగా తోటి మహిళలను తమ సోదరిలా, తల్లిగా భావిస్తామని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ఉండటంతో పాటు తోటివారికి ఈవ్‌టీజింగ్ వలన కలిగే అనార్ధాల గురించి తెలియజేసి ఆదర్శరంగా నిలుస్తామని ప్రతిజ్ఞ చేశారు.

కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి శ్రీమతి చెన్నుపాటి విధ్య, శ్రీమతి డా॥కీర్తి, శ్రీ ఎం.సి.దాస్, విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపి 2 శ్రీ కాంతి రాణ టాట ఐపిఎస్, లా & ఆర్డర్ 1 డిసిపి శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, మహిళా మిత్ర కోఆర్డినేటర్లు, సభ్యులు, పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --